గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి

సి.ఎమ్.ఏ.సంఖ్య.59/2015

తేదీ: 12.02.2015

వీరి మధ్య:

చీఫ్ జనరల్ మేనేజర్, రామగుండం–, గోదావరిఖని

...... అప్పీలుదారు

మరియు:

పోతురాజు మరియు తొమ్మిదిమంది

....... ప్రతివాదులు

అప్పీలుదారుల తరపు న్యాయవాది : శ్రీ జె. ప్రభాకర్

ప్రతివాదుల తరపు న్యాయవాది : శ్రీ ఎండి. అజ్మల్ అహమ్మద్

న్యాయస్థానము ఈ క్రింది తీర్పును వెలువరించినది: –

ఉత్తర్వు:–

ఐ.ఏ.సంఖ్య.447/2014లోని ఓ.ఎస్.సంఖ్య 28/2014 కేసులో తేది. 19–01–2015 నాడు జారీ చేసిన ఉత్తర్వుకు వ్యతిరేకముగా, ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీలు దాఖలు చేయబడెను. ఛైర్మన్–కం–ప్రేసీడింగ్ ఆఫీసర్, ఇండస్ట్రియల్ ట్రిబ్యూనల్–

కం-లేబర్ కోర్టు-కం-VI అడిషినల్ డిస్ట్రిక్ మరియు సెషన్స్ జడ్జి, గోదావరిఖని వారు నిషేదాజ్ఞ ద్వారా ప్రతివాదుల సూట్ షెడ్యూల్ ఆవరణలో ఎటువంటి జోక్యమును అప్పీలు దారు చేసికొనకూడదని నిరోధించెను.

అప్పీల్ ను పరిష్కరించడానికి ఈ కోర్టు ప్రతిపాదించిన పద్ధతిలో, వాస్తవాలను వివరంగా నమోదు చేయవలసిన అవసరం లేదు.

విచారణలో, ప్రతివాదులకు వ్యతిరేకంగా పబ్లిక్ ప్రిమైసెస్ (అనధికార ఆక్రమణదారుల తొలగింపు) చట్టం, 1971 (సంక్షిప్త "చట్టం" కోసం) కింద చర్యలను ప్రారంభించడం గురించి అప్పీలుదారుడు ఆలోచిస్తున్నట్లు తెలిసింది.

అప్పీలుదారు తరపు న్యాయవాది శ్రీ జె. ప్రభాకర్, అటువంటి చర్యలను ప్రారంభించిన సందర్భంలో, ఉత్తర్వులో దిగువ కోర్టు చేసిన పరిశీలనలు అప్పీలుదారు యొక్క ప్రయోజనాలను ప్రతికూలపరచవచ్చునని సమర్పించారు.

దిగువ కోర్టు వారిచ్చిన ఉత్తర్వును పరిశీలిస్తే సూట్ షెడ్యూల్ ఆస్తిపై గల స్వాధీనత గూర్చి సవివరముగా తెలిపిననూ, దిగువ కోర్టు, నిషేధాన్ని ఆమోదిస్తూ, అప్పీలుదారుడు తన హక్కుననుసరించి, ప్రతివాదులను సూట్ షెడ్యూల్ ఆస్తి నుండి చట్ట ప్రకారమైన పద్ధతిలో వైతోలగవచ్చునని పేర్కొనెనని తెలియును.అందులన అప్పీలులో దిగువ కోర్టు జారీ చేసిన ఉత్తర్వు తుది ఉత్తర్వుగా అనుకోరాదు. కాబట్టి, ప్రతివాదులు హక్కుగా సూట్ షెడ్యూల్ ఆస్తిని స్వాధీనము కలిగి ఉండే విషయములో కక్షిదారులను అట్టి ఉత్తర్వు కట్టడి చేయజాలదు.

మరో విధంగా చెప్పాలంటే, దిగువ కోర్టు వారి ఉత్తర్వులోని పరిశీలనలకు లోబడి ఉండకుండా, అప్పీలుదారుడు చట్టము క్రింద, ప్రతివాదులకు వ్యతిరేకముగా చర్యలు జరిపించుటకు అర్హులు, సలహా పొందితే, మరియు ప్రతివాదులు వారిని అట్టి చర్యల నుండి రక్షించుకొనే స్వేచ్ఛా కలిగి యున్నారు.

పైన తెలిపినల పరిశీలనల దృష్ట్యా, సివిల్ మిస్లేనియస్ అప్పీలు కొట్టివేయబడెను.

అప్పీలు కొట్టివేయడానికి కొనసాగింపుగా, మధ్యంతర ఉపశమనము కొరకు అప్పీలుదారు దాఖలు చేసిన సి.ఎం.ఏ.ఎమ్.పి. సంఖ్య.99/2015 చెల్లుబాటుకాదని, కొట్టివేయబడెను.

________________________

న్యాయమూర్తి, సి.వి.నాగార్జున రెడ్డి

*తేది*.12/02/2015